క్లుప్తంగా

ఎఫ్ఆర్ఓగా బాధ్యతలు స్వీకరణ


ఎఫ్ఆర్ఓ ఉపేందర్

మణుగూరురూరల్: మణుగూరు ఫారెస్ట్ రేంజ్ అధికారిగా పి.ఉపేందర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎఫ్ఆర్ఓగా పని చేసిన ద్వాలియా చర్లకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎఫ్ఆర్ఓ ఉపేందర్‌కు ఎఫ్ఆర్ఓ ద్వాలియా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రిన్సిపాల్‌గా..

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా హెచ్.వెంకటేశ్వరరావు శనివారం బాధ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు ఆయనకు పుష్పగుచ్ఛాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి

అశ్వాపురం: తపాలా శాఖ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు సబ్ డివిజన్ ఐపీఓ రామ్మూర్తి అన్నారు. మండల పరిధిలోని మిట్టగూడెం బ్రాంచ్ పోస్టాఫీస్‌లో తపాలా శాఖ సేవలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. పోస్టాఫీస్‌లో పీఓఎస్‌బీ, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనూష, పంచాయతీ కార్యదర్శి సైదులు, అశ్వాపురం సబ్ పోస్టుమాస్టర్ భాస్కర్‌రెడ్డి, సుధీర్, సత్యనారాయణ, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

పునర్వసు కల్యాణం

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో పునర్వసు నక్షత్ర సందర్భంగా శనివారం మాస కల్యాణం నిర్వహించారు. పలు రకాల పూజా కార్యక్రమాలు చేపట్టి కల్యాణతంతు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్, ఆలయ అర్చకులు పొడిచేటి సీతారామానుచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, పరిచారక నలదీగల నరసింహాచార్యులు, సిబ్బంది శివ, రాము పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి కల్యాణం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని శనివారం వైభవంగా జరిపించారు. పలు పూజల అనంతరం అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు కల్యాణాన్ని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

గుంతలు పూడ్చాలి

మణుగూరుటౌన్: మణుగూరు–బీటీపీఎస్ పినపాకకు వెళ్లే రహదారి రోడ్డుపై గుంతలను పూడ్చి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని సీపీఐ మండల, పట్టణ కార్యదర్శి జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్‌లు ఆర్ అండ్‌బీ అధికారులను కోరారు. శనివారం రోడ్డును నాయకులతో కలిసి పరిశీలించిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సర్వర్, సాందె కుటుంబరావు, గడ్డం వెంకటేశ్వర్లు, ఎడారి రమేశ్, మంగి వీరయ్య తదితరులు ఉన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

ములకలపల్లి: వర్షాలకు దెబ్బతిన్న అప్రోచ్ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు నరాటి ప్రసాద్ కోరారు. మండలపరిధిలోని పలుగ్రామాల రోడ్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడారు. మూకమామిడి, మాధారం, పొగళ్లపల్లి, పూసుగూడెం, కొత్తూరు గ్రామాల బీటీ రోడ్ల సైడ్‌బర్మ్‌లు భారీవర్షాలకు కోతకు గురయ్యాయని అన్నారు. సంబంధితశాఖ అధికారులు స్పందించి, త్వరితగతిన మరమ్మతులు చేయాలని అన్నారు. రామకృష్ణ, వెంకటి, శ్రీను ఉన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరం

చర్లరూరల్: చర్ల మండలంలోని సత్యనారాయణపురం పీహెచ్‌సీ పరిధిలోని బత్తినపల్లి, బట్టిగూడెం గ్రామాల్లో శనివారం వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారిని దివ్యనయన, ఎంసీహెచ్‌పీఓ డాక్టర్ చైతన్యలు వైద్య పరీక్షలు చేసి వారికి మందులను పంపిణీ చేశారు. హెచ్ఈఓ బాబూరావు, ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, ఎంపీహెచ్ఏ కవిత, హెల్త్ అసిస్టెంట్లు వరప్రసాద్, వేణు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని లింగాపురంపాడు, మేడువాయి, తేగడ గ్రామాల్లో శనివారం ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు.

అనుచిత వ్యాఖ్యలు తగవు

అశ్వారావుపేటరూరల్: మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తగదని ఆ పార్టీ యువజన విభాగం నాయకులు ఖండించారు. శనివారం జరిగిన సమావేశంలో యువజన నాయకులు మాట్లాడారు. సమావేశంలో యువజన నాయకుడు మోటూరి మోహన్, పార్టీ టౌన్ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్, తగరం హరి, సోమాని రాజా రమేష్, బుజ్జిబాబు పాల్గొన్నారు.

పదవి లేకపోయినా ప్రజల్లో ఉంటాం..

- మండల పరిషత్ చివరి సమావేశాల్లో ప్రజాప్రతినిధులు
- ముగిసిన ఎంపీటీసీల పదవీకాలం
- సన్మానాలు చేసిన అధికారులు


దుమ్ముగూడెం: ఎంపీపీని సన్మానిస్తున్న అధికారులు, ఎంపీటీసీలు

దుమ్ముగూడెం: పదవి లేకపోయిన ప్రజల్లో ఉంటూ ప్రజాసేవకు అంకితమవుతామని ఎంపీపీ రేసుల క్ష్మి, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మలు అన్నారు. శనివారం ఎంపీపీ రేసు లక్ష్మి అధ్యక్షతన పాలక వర్గం చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ 3నెలల ప్రగతిని సభలో చదివి వినిపించారు. అనంతరం ఐదేళ్ల పదవి కాలం పూర్తి చేసుకున్న ఎంపీటీసీలను మండల ప్రజాపరిషత్ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ముత్యాలరావును ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ వంశీ, మాజీ జెడ్పీటీసీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారయణమూర్తి, మండల ప్రత్యేకాధికారి హరిలాల్, ఎంపీడీఓ ముత్యాలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పినపాక: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఆఖరి సమావేశం కావడంతో ఎంపీటీసీలు, సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులు సంఖ్యలో పాల్గొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధంపై చర్చించారు. ప్రతి పంచాయతీలో తప్పనిసరిగా బ్లీచింగ్ చేయాలని సూచించారు. అనంతరం ఎంపీటీసీలను అధికారులు సన్మానించారు. శాలువలతో సత్కరించి మెమొంటోను అందజేశారు.

చంద్రుగొండ: ఐదేళ్ల పదవీకాలం ముగించుకున్న ఎంపీటీసీలకు ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఎంపీపీ బాణోత్ పార్వతితోపాటు జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డిలను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బయ్యారపు అశోక్, స్పెషల్ ఆఫీసర్ సీంజీవరావు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం


చర్లరూరల్: తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

చర్లరూరల్: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం సుబ్బంపేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతను సీడీపీఓ చైతన్య వివరించారు. కార్యక్రమంలో సుబ్బంపేట సూపర్ వైజర్ జగదాంబ,కార్యదర్శి సర్వేశ్వరరావు,ఎఎన్ఎం హైమావతి,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: తల్లి పాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మణుగూరు ఐసీపీఎస్ సీడీపీఓ జయలక్ష్మి తెలిపారు. మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయితీ సెక్టార్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలువురు చిన్నారులతో అన్నప్రాసన చేయించారు. కార్యక్రమాల్లో సీడీపీఓ జయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్ లీలావతి, ఎన్టీఆర్ నగర్ పాఠశాల హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, ఏఎన్ఎం లక్ష్మీ, ఆశా వర్కర్లు కంగాల విజయకుమారి పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని నందిపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. గ్రామంలోని కేంద్రం2, కేంద్రం–3 పరిధిలో ఉన్న ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేయించి, తల్లులకు ముర్రుపాలు, పోషకాహారంపై సెక్టార్ సూపర్ వైజర్ సౌజన్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం కృష్ణారావు, కార్యదర్శి వి.అలివేలు, అంగన్‌వాడీ చిన్నారులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'మోసం చేసిన కాంగ్రెస్'

అశ్వాపురం: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన యువజన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఏ శాఖ నుంచి ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో స్పష్టత ఇవ్వలేదన్నారు. సమావేశంలో యువజన నాయకులు నజీర్ షేను, రాసాల రమేష్, పిట్టా శ్రీను, బాగావత్ సతీష్, మామిడాల శివ, కొమ్ము రాంబాబు, గద్దల శ్రీను, పిట్టా సతీష్, ప్రేమ్‌కుమార్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: అసంపూర్తిగా ఉన్న జాబ్ క్యాలెండర్‌తో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం సృజన్ ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో యువజన నాయకులు జక్కం రంజిత్, తాళ్లపల్లి నాగరాజు, దేగల సంపత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

భద్రాచలంటౌన్: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని జిల్లా ఆర్య వైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సురవరం ప్రతాప్ రెడ్డి చిర్మరణీయుడని, కాని ఆయనను గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యం కాదని పేర్కొన్నారు. సురవరం జ్ఞాపకార్థం ఏదైన కొత్త ప్రాజెక్ట్‌కు ఆయన పేరు పెట్టి గౌరవించడం సముచితమని ప్రభుత్వానికి సూచించారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

అశ్వారావుపేటరూరల్: అదనపు కట్నం కోసం వేధిస్తున్న వ్యక్తిపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసుల కథనం ప్రకారం.. మండలంలో బచ్చువారిగూడేనికి చెందిన సాయికుమారికి ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం బి.కొండేపాడుకు రుద్ర సత్యదేవ సూర్యనారాయణకు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.లక్ష నగదు, అరెకరం పొలాన్ని ఇవ్వగా దంపతులు కొన్నాళ్లుగా బచ్చువారిగూడెంలో నివాసముంటున్నారు. ఈ నేపథ్యాన సూర్యనారాయణ భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తుండడమే కాక తన గ్రామానికి వెళ్లిపోయాడు. దీంతో సాయికుమారి ఫిర్యాదు మేరకు ఆయన కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎఫ్‌బీఓను దూషించిన వారిపై..

దమ్మపేట: ఫారెస్టు బీట్ ఆఫీసర్‌ను అసభ్య పద జాలంతో దూషించిన వ్యక్తులపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై సాయికిషోర్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని అర్లపెంటకు చెందిన వెలకం సుమలత గ్రామ శివారులో ఎకరం అటవీ భూమిని ఆక్రమించి పత్తి పంట సాగు చేస్తోంది. దీంతో బీట్ ఆఫీసర్ అరుణ జూలై 27న పత్తి మొక్కలను తొలగించే క్రమంలో సుమలతతో పాటుగా తోలెం శ్రీను అడ్డుకుని దూషించారు. ఘటనపై ఎఫ్‌బీఓ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

సున్నం రాజయ్యకు నివాళి

భద్రాచలం దివంగత, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య నాలుగో వర్ధంతిని పలుచోట్ల నిర్వహించారు. సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీలు చేపట్టారు. రాజయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం పాటు ప్రజాప్రతినిధిగా పనిచేసిన రాజయ్య.. ఏనాడూ తన వ్యక్తిగత స్వార్థం కోసం ఆలోచించలేదని అన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడటమే సున్నం రాజయ్యకిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్


భద్రాచలంఅర్బన్: సున్నం రాజయ్య స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


బూర్గంపాడు: రాజయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


అశ్వారావుపేటరూరల్: చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

వాహన తనిఖీలు

మణుగూరురూరల్: మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యంలో మండల పరిధిలోని సాంబాయిగూడెం గ్రామం వద్ద మణుగూరు సీఐ సతీష్‌కుమార్ సిబ్బందితో కలిసి శనివారం ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. మణుగూరు–ఏటూరునాగారం ప్రధాన రహదారిపై వాహనాలను నిలిపి సంబంధిత పత్రాలను పరిశీలించారు. అనుమానస్పద వ్యక్తుల వివరాలను సేకరించి వదిలేశారు.

'పొలం బాట'

కరకగూడెం: 'పొలం బాట' కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ రెడ్డి శనివారం కరకగూడెం గ్రామంలోని పలువురి రైతుల పొలాలను సందర్శించారు. విద్యుత్ సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ తీర్పుపై సంబురాలు

దుమ్ముగూడెం: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ధర్మాసనం అనుకూలంగా తీర్పు వెలువడించిన సందర్భంగా మండలంలోని శ్రీనగర్ కాలనీ గ్రామంలో స్థానికులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. రానున్న ఉద్యోగ నోటిఫికేషన్‌లోనే ఈ వర్గీకరణ ఫలాలు అమలుచేయాలని ఈ సందర్భంగా యువత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ గ్రామ పెద్దలు జుంజురి జయసింహ, రాజు సింహ, జిలకర్ర చంటి, గంగరాజు, యువత పాల్గొన్నారు.

సస్పెండ్ చేయాలి

దమ్మపేట: మండల పరిధిలోని గ్రామ దీపికల వేతనాలు చెల్లించకుండా, వారిని ఇబ్బందులకు గురిచేసిన దమ్మపేట సెర్ప్ ఏపీఎం నాగేశ్వరరావును తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ శనివారం డిమాండ్ చేశారు. సీసీగా పనిచేసి ప్రస్తుతం బదిలీపై వెళ్లిన సీసీ కృష్ణవేణిని కూడా సస్పెండ్ చేయాలన్నారు. ఈ మేరకు కొత్తగూడెంలో డీఆర్‌డీఓ పీడీ విద్యాచందనకు వినతిపత్రం అందజేశారు. నటిరాప్రసాద్, నాగమణి, భద్రమ్మ, సీత, భార్గవి, రమ, శ్రీదేవి, వసంత, జ్యోతి పాల్గొన్నారు.

కలుపు మందు పిచికారీ

దమ్మపేట: బస్ స్టేషన్ ప్రాంగణంలోని పిచ్చి మొక్కల సమూల నివారణకు, దమ్మపేట కాంగ్రెస్ యువ నాయకులు కలుపు మందు శనివారం పిచికారీ చేయించారు. నాయకులు చిన్నశెట్టి గోపి, రొయ్యల కుమార్‌లు తమ సొంత ఖర్చులతో ఈ కార్యక్రమం చేపట్టగా.. పలువురు వారిని అభినందించారు.

బదిలీలు నిలిపివేయాలి

మణుగూరుటౌన్: ఏరియా నుంచి కొత్తగూడెం ఏరియాకు బదిలీ చేసిన ఫిట్టర్లను.. వారి అవసరత ఉన్న మణుగూరు ఏరియాలోనే కొనసాగించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎస్ఓటూ జీఎం శ్యాంసుందర్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మేకల ఈశ్వర్, జి.పుల్లారావు, అబ్దుల్ సుభానీ తదితరులు ఉన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

దుమ్ముగూడెం: మండలంలోని రామారావుపేట పంచాయతీలో ఉన్న ఒడ్డుగుంపు ప్రాథమిక పాఠశాలలో ఐటీసీ పీఎస్‌పీడీ హెచ్ఆర్ జనరల్ మేనేజర్ చెంగలరావు చేతుల మీదుగా విద్యార్థులకు నోట్‌బుక్స్ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహనా, హెచ్ఎం జె.జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్‌మిలాన్ డే..

మణుగూరురూరల్: మండలంలోని సంతోష్‌నగర్ ప్రాంతంలో ఉన్న ఎక్స్‌లెంట్ స్టార్ హైస్కూల్‌లో శనివారం వాటర్‌మిలాన్ డే వేడుకలను నిర్వహించారు. ప్రీప్రైమరీ విద్యార్థినీ, విద్యార్థులు వాటర్‌మిలాన్ వేషధారణలో అలరించారు. అనంతరం ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడారు. డైరెక్టర్ యాకుబ్ షరీఫ్, ఉపాధ్యాయులు జీనత్, సమియ నయ్యర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తన అలవరుచుకోవాలి


సబ్ జైల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ప్రథమశ్రేణి న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

భద్రాచలంఅర్బన్: ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాచలం సబ్ జైలును శనివారం సందర్శించారు. జైలులో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. జైలు ఆసాంతం పరిశీలించి వసతులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో లీగల్ హెడ్ కౌన్సిల్ భాసం శారద, ప్యానెల్ న్యాయవాదులు, రిటైనర్ న్యాయవాదులు సత్యనారాయణ, తిరుమలరావు, బండారు రమేష్, సాధనపల్లి సతీష్, సంధ్య, మల్లేష్, రాంబాబు ఉన్నారు.

మత్తుకు యువత దూరంగా ఉండాలి



భద్రాచలంటౌన్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ అంకిత్ కుమార్

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజెన్సీలోని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాలను అరికడదాం.. సమాజాన్ని కాపాడుదాం అనే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాలంగి హరికృష్ణ, భూపేందర్ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

భద్రాచలంఅర్బన్: మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వాడకంతో ప్రమాదాలను, వాహన నిబంధనలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, సామాజిక కార్యకర్త కొప్పుల మురళి, ఎన్ఎస్ పీఓ ఆనంద్‌బాబు, అధ్యాపకులు సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, మాన్‌సింగ్, జయప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ములకలపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మహాలక్ష్మి కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రేపటి నుండి 9వ తేదీ వరకు ఈ కార్యక్రమంలో చేపట్టనున్న షెడ్యూల్‌ను వివరించారు. ఎంపీఓ లక్ష్మయ్య, ఐకేపీ ఏపీఎం సంపత్‌కుమార్, జీపీ కార్యదర్శులు, సీసీలు, వీఓలు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: రేపటి నుంచి 9వ తేదీ వరకు జరిగే స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అశ్వారావుపేట ఎంపీఓ ప్రసాదరావు కోరారు. శనివారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ, పంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆదివాసీ దినోత్సవం..

దుమ్ముగూడెం: ఆగష్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ ఐక్య కార్యచరణ సంఘాల కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అన్ని సంఘాల ప్రతినిధులు, రాజకీయ ప్రతినిధులతో సమావేశమై ఈ మేరకు తీర్మాణం చేశారు. ఆదివాసీ సంఘాల నాయకులు ఎంపీపీ రేసు లక్ష్మి, కొమరం దామోదర్‌రావు, శ్రీనివాసరావు, కామరాజు పాల్గొన్నారు.

దమ్మపేట: ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను జయప్రదం చేయాలని కోరుతూ.. మండల కేంద్రంలో కరపత్రాలను ఆదివాసీల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. నాయకులు కొర్సా వెంకటేష్, తెల్లం రామారావు, బండారు సూర్యనారాయణ, గడ్డం వెంకటేష్, తంబళ్ల రవి, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీధి లైట్లు వెలిగాయి..


బుర్రవేములలో వెలిగిన విద్యుత్ లైట్లు

సాక్షి ఎఫెక్ట్..

దుమ్ముగూడెం: మండలంలోని బుర్రవేముల గ్రామంలో విద్యుత్ లైట్లు శనివారం వెలిగాయి. గత నెల రోజులుగా విద్యుత్ లైట్లు వెలగకపోవడంతో 'చిమ్మచీకటిలో బుర్రవేముల' అనే శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టడంతో గ్రామంలో విద్యుత్ దీపాలు వెలిగాయి. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

కూలి పెంపునకు పోరాడుదాం

చంద్రుగొండ: వ్యవసాయ కూలీల రేట్ల కోసం పోరాడుదామని వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి పెద్దిని వేణు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలకేంద్రం చంద్రుగొండలో వ్యవసాయ మహిళా కార్మికులతో కలిసి కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం నాయకుడు రాజా తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందనలు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని సీటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు గాలి రామ్మోహన్‌రావుకు పట్టణంలోని పలువురు వైద్యులు శనివారం అభినందనందించారు. పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మొత్తం 10 బంగారు పథకాలను సాధించడంపై అభినందనలు తెలిపారు. ఆయన కృషి పట్టుదలకు నిర్వచనం అన్నారు. కార్యక్రమంలో సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, గురు తేజ, మహంతి వెంకటకృష్ణాజి, గుగులోతు శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

అశ్వాపురం: మండలంలో విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యశిబిరాలు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టి వ్యాధులను నియంత్రణలో ఉంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల శ్రమదానం


మండలపల్లి శివారులో రోడ్డుపై గుంతలను పూడ్చుతున్న పోలీసులు

దమ్మపేట: మండలంలోని మండలపల్లి గ్రామ శివారులో రోడ్డుపై పడిన పెద్ద పెద్ద గుంతలను స్థానిక పోలీస్ కానిస్టేబుళ్లు గులకరాళ్లతో పూడ్చారు. వారికి స్థానిక యువకులు ఆళ్ల పండు, పానుగంటి లోకేష్‌లు కూడా సహకరించారు. పోలీసులను స్థానికులు అభినందించారు.

పాలాభిషేకం..

దమ్మపేట: కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన సందర్భంగా, మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. మండలంలోని అంకంపాలెం గ్రామంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో యువజన నాయకుడు కాకా రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో కొండ్రు శ్రావణ్, పొట్ట వెంకటరావు, సాయి, కొర్సా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల లీడర్ల ఎన్నిక

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎన్నికల నిర్వాహన నమూనాలో పాఠశాల ఎస్పీఎల్‌తో పాటు పలువురు తరగతి లీడర్లను శనివారం ఎన్నుకున్నారు. పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు శాఖ అధికారులుగా వ్యవహరించి ఎన్నిక నిర్వహించారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో భద్రాచలం డిప్యూటీ తహసీల్దార్ సునీత ఎలిజిబెత్ పాల్గొని విద్యార్థులకు సాధారణ ఎన్నికలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.రమ, ఆర్ఐ నర్సింహారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.